www.suryaa.com
నేటి దినపత్రిక
సూర్య
అన్నమయ్య
మంగళవారం | 6 మే 2025
పేజీలు 8






## కొత్త మాధవరంలో భద్రావతి భావనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం లో వెలిసిన శ్రీ బద్రావతి భావన నారాయణస్వామి బ్రహ్మోత్సవాలు లో భాగంగా సోమవారం రాత్రి స్వామివారిని పులి వాహనపై కూర్చుండబెట్టి గ్రామ పురవీధులలో రథం పై ఊరేగింపు కార్యక్రమం చేపట్టడం జరిగింది స్వామివారిని తిలకించడానికి పెద్ద సంఖ్యలో మహిళలుభక్తులు పాల్గొని ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించారు ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# టెర్రకోట బొమ్మలకు ప్రసిద్ధి అంగళ్ళు

- టెర్రకోట కళాకారుల అద్భుత కళానైపుణ్యం
- ప్రోత్సహిస్తే మరింత ప్రాచుర్యం లభించే అవకాశం
- అంతరించిపోతున్న కళలను కాపాడుకోవాలి






**మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజకవర్గం, కురబలకోట మండలం, అంగళ్లు అనే ఊరు రాగానే దారికి రెండు వైపులా ఎర్రగా మెరుస్తూ ఆహ్వానం పలుకుతున్న టెర్రకోట బొమ్మలు,ఆ కుండీల్లో నిండి ఉన్న రంగురంగుల పువ్వులు దర్శనమిస్తాయి.మట్టిని కాల్చి వివిధ ఆకృతుల్లో బొమ్మలకు రూపం పోయడం మనిషి నేర్చిన పురాతన కళల్లో ఒకటి.అంగళ్లు అనే ఈ గ్రామం అన్నమయ్య జిల్లా, కురబలకోట మండల పరిధిలో ఆ కళ దాగి ఉండడం మనకు గర్వకారణం. మదనపల్లె పట్టణానికి పది కిలోమీటర్ల దూరంలో ఈ గ్రామం ఉంది.కడప,కదిరి, మదనపల్లె జాతీయ రహదారి మార్గ కూడలి. ఎం.బి.టి రోడ్డుకు ఇరువైపుల మిగతా 2లో

# రైతులను గాలికొదిలేసిన ప్రభుత్వాలు

**వీరబల్లి మేజర్ న్యూస్:** మన దేశంలో, రాష్ట్రంలో సారవంతమైన భూములు, అనుభవజ్ఞులైన కష్టపడే రైతులు, ఆదాయాలు పెరిగిన ప్రజా ప్రభు త్వాలు ఉండి కూడా అసంఖ్యాక రైతులు ఎందుకు అధోగతి పాలవు తున్నారు? అన్ని రంగాలు దినదినాభివృద్ధి సాధిస్తున్నా ఒక్క వ్యవసాయ రంగం మాత్రమే. ఎందుకు కుచించుకుపోతున్నది? అర్థికాభివృద్ధి ఎగసిపడుతున్నదని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు వ్యవసాయాభివృద్ధిపై నీళ్ళు నమలడం ఎందుకు? ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనుకకు తగ్గకుండా మొండి ధైర్యంతో రైతులు సేద్యం కొనసాగిస్తున్నారు కాబట్టే ఈ మాత్రం అన్నమైనా జాతికి దొరుకు తున్నది. వారు కూడా విరక్తితో ఒక ఏడాది కాడి పడేస్తే, మన దేశంలో ఉన్న 140 కోట్ల జనాభాగతి అధోగతి కాక తప్పదు. వ్యవసాయ రంగాన్ని ఇతర పరిశ్రమలతో సమానంగా పరిగణించి రైతుకు ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యం కల్పించి పెద్ద ఎత్తున నిధులు ప్రవహింపచేస్తే తప ఏ ఈ రంగం బతికి బట్ట కట్టే పరిస్థితి కనుపించడం లేదని ఎన్నో కమిటీలు ప్రభుత్వాలకు సిఫా రసు చేశాయి. వాటి అమలుకు మాత్రం ప్రభుత్వాలు పూనుకోవడం లేదు. రైతు సౌభాగ్యమే తమ ధ్యేయమంటూ ప్రభుత్వాలు జోలపాటల తో రైతుల్ని మభ్యపెడుతున్నాయి. అలుపెరుగని శ్రామికుల్లా రైతులు బతుకు పోరు చేస్తూ జాతికి ఆహారాన్ని అందిస్తుంటే అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వారిని బిచ్చగా ళ్ళుగా వేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులు సంఘటితమై ఉద్యమించ వలసిన తక్షణావసరం నేడు ఎదుగయ్యింది. ప్రభుత్వ విధానాలు ఏ రాజకీయ పార్టీ నాయకులకో సంబంధించినవి కావు. దేశంలో, రాష్ట్రంలో రైతాంగం దయనీయ దుస్థితిపై ప్రతి ఒక్కరూ వాలి ఒటకబోస్తున్నారు. ప్రభుత్వం అందించే రాయితీలు, రుణ మాఫీలు స్వయంగా వ్యవ సాయం చేయకుండా ఉన్న భూకామందులకే లభిస్తున్నాయని తెలిసినా ప్రభు త్వం కౌలు రైతుల సమస్యలపట్ల దృష్టి సారించడం లేదు. వ్యవసాయం ద్వారా రోజు గడవని రైతులు, ధరలు పెరిగి ఆహారం సమకూర్చుకోలేక పోతున్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చలోకి రాకుండా వాస్తవాలను మరుగు పరచి అప్రధాన సమస్యల్ని ప్రధాన సమస్యలుగా ముందుకు తెస్తూ ప్రజల దృష్టిని మరలుస్తున్నారు. రైతులు, ప్రజలు సమస్యలపై ఆందోళనలు చేపడితే పోలీసు బల గాల సహాయంతో అణిచి వేస్తున్నారు.




వ్యవసాయ రంగానికి ప్రకృతి విధ్వం సం ఒక సవాలు! అందువల్ల కూడా ఆ రంగం గాలిలో దీపంలా మారింది. వాతావరణం అనుకూలంగా ఉంటే అది తమ ఘనతగా చెప్పు కుంటూ, నష్టం జరిగితే దానిని ప్రకృతిపై, ప్రతిపక్షాలపై నెట్టిస్తోంది ప్రభుత్వం. సముద్ర తీరం ఉన్నప్పుడు, వచ్చే ఆకాల వర్షాలు, వరదలు, తుఫానుల వారినుంచి రైతుల్ని, ప్రజల్ని రక్షించడం ప్రభుత్వాల బాధ్యత కాదా? ఫలసాయం చేతికందే దశలో విపత్తుల విధ్వంసానికి రైతుల కష్టార్జితం పొలాల లోనేక ఎళ్ళిపోతోంది. రాష్ట్రంలో అరగంటకొక చాపు గంట మోగు తోంది. ప్రకృతి వైపరీత్యాలను నిలువరించడం సాధ్యం కాకపోయినా, వాటి వల్ల నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవడంపైన, వాటిని ప్రణాళికా బద్ధంగా ఎదు ర్యాని నష్టాలను తగ్గించే శాశ్వత పథకాలను చేపట్టడంపైనా ప్రభుత్వాలు శ్రద్ధ చూపడం లేదు. పన్నులు కొత్త వ్యవసాయ విధానాలు రైతులకు అందుబాటులో ఉన్నా, వాటిని అనుసరించడానికి అవసరమైన తక్కువ ఖర్చు కాగల రుణ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించడం లేదు, మార్కెట్ హెచ్చు తగ్గులనుంచి రైతుకు రక్షణ లేదు. రైతుల ఆదా యం పెరిగే విధంగా వారికి నై పుణ్యం, పెట్టుబడులు, యంత్రాలు న మకూ ర్చడం లేదు. వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి ప్రవేశ పెట్టిన అరకొర పథకాలు కాగితాలకే మిగతా 2లో



## ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగు తోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించా లన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా మిగతా 2లో

సూర్య www.suryaa.com
మంగళవారం
6 మే 2025

## ఆనంద నిలయంలో వృద్ధులకు వస్త్ర, అన్న వితరణ



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : కర్ణాటక రాష్ట్రానికి చెందిన శ్రీ సాయి సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సాయి స్వామి పుట్టిన రోజు వేడుకలను సోమవారం ధాత్రి ఆనంద నిలయంలో ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా వృద్ధులతో కుటుంబ సమేతంగా తమ ఆనంద క్షణాలను గడిపారు.అంతరం వస్త్ర దానం,అన్నవితరణ కార్యక్రమం జరిపించారు.ఆనంద నిలయంలోని వృద్ధ పురుషులకు పంచటవలు,మహిళలకు చీరలు అందజేశారు.వృద్ధులందరూ సాయి స్వామివారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.కర్ణాటక నుంచి విచ్చేసి వారి పుట్టినరోజుని ఇక్కడ జరిపించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆనంద నిలయం నిర్వాహకులు డాక్టర్ స్వాతి చక్రపాణి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధాత్రి ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్,కో-ఆర్డినేటర్ చక్రపాణి,30 మంది వృద్ధులు,ధాత్రి ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులను గాలికొదిలేసిన ప్రభుత్వాలు

(మొదటి పేజీ తరువాయి)పరిమితమవుతు న్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతులనుంచి సెల్లు పేరుతో వంట భూముల్ని చేజిక్కించుకుంటూ వారిని వ్యవసాయానికి దూరం చేస్తున్నది. దాంతో సారవంతమైన భూముల్లో కాం క్రీట్ భవనాలు వెలుస్తున్నాయి. ప్రభుత్వ ప్రోత్సాహం లేక, వ్యవసాయం గిట్టుబాటు కాక అనేకమంది రైతులు సొంతభూ ముల్ని కౌలుకిచ్చి వలసలు పోతున్నారు. కౌలు రైతులు వ్యవసాయం గిట్టుబాటు కాక, యజమానులకు కిస్తీలు కట్టలేక కుదేలై అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. బ్యాంకుల రుణాలు వాస్తవంగా వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులకు కాక భూస్వాములకే చేరుతున్నాయి. బీమా పథకం వీరికి వర్తించడం లేదు. ఫలితంగా గుండె ఆగ్రో, ఆత్మహత్యకు పాల్పడో పిట్టల్లా రాలిపోతున్నారు. ఉత్పత్తి ధరపై 150 శాతం. అధికంగా రైతుకు అందేలా చూడాలని స్వామినాథన్ కమిటీ చెపి నా, అదే విషయాన్ని తాజాగా ముఖ్యమంత్రుల కమిటీ సిఫారసు చేసినా అమలు కావడం లేదు. మన దేశం ఏవిధంగా పరాధీనమవుతున్నదో స్వామినాథన్, జయతీఘోష్ వంటి నిపుణులు వివరించారు.

## ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు.

### ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు

రాయచోటి మండలానికి చెందిన ఇంజేటి భాగ్యమ్మ మూడు సంవత్సరాల క్రితం తన భర్త చనిపోయాడని, తనకు వితంతు పింఛను వచ్చేలా చూడగలరని జిల్లా కలెక్టర్కు విన్న వించుకున్నారు. పెద్ద తిప్ప సముద్రం మండలానికి చెందిన శివరాం తనకు వచ్చే వికలాంగ పింఛను గత ప్రభుత్వంలో తొలగించబడిందని తన వికలాంగ పింఛనును పునరుద్ధరించ వలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. వాయల్పాడు మండలానికి చెందిన తాను ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నానని, వెంకటరమణ తనకు పెరాలసిస్ సోకిందని, తనకు దగ్గరగా ఉండే పాఠశాలలో బదిలీ చేయగలరని జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఎస్ డి సి రాఘవేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లె సమస్యలపై అర్జీని స్వీకరిస్తున్న కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి

రైల్వేకోడూరు మేజర్ న్యూస్: రైల్వేకోడూరు మండలం ఉప్పరపల్లి గ్రామ ప్రజల తరుపున ముందుగా మీకు పెళ్లి రోజు మరియు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాము, ముఖ్యముగా మా గ్రామ ప్రజల తరుపున మేము విన్నవించుకును విన్నపము ఏమనగా మా ఉప్పరపల్లి గ్రామము అభివృద్ధి విషయములో చాలా వెనుకబడి వున్నది .మేము ఎప్పటినుండో ఒకే పార్టీకి మద్దతు తెలుపుతూ వస్తున్నాము కానీ వారు మాపల్లెకు ఎటువంటి అభివృద్ధి చేసినది లేదు కనుక మీరు పల్లెలకు చేస్తున్న అభివృద్ధిని చూసి మా పల్లె ప్రజలందరము మీ దారిలో నడవడానికి నిర్ణయం తీసుకున్నాము కావున మీరు మాపల్లెను అభివృద్ధిపథంలో నడిపిస్తారని ఆశిస్తున్నాము. మా ఉప్పరపల్లి ప్రజల తరుపున మిమ్మల్ని అడుగుతున్నచిన్న కోరికలు : మరియు మా గ్రామం యొక్క సమస్యలు మీరు తీరుస్తారని మేము ఆశిస్తున్నాము మా గ్రామం యొక్క సమస్యలు ఏమనగా బస్ షెల్టర్ , వాటర్ ప్లాంట్, రేషన్ షాప్, కరెంటు పోల్స్ ఎత్తు పెంచడం, కమ్యూనిటీ హాల్, సిమెంట్ రోడ్లు, గ్రామ సచివాలయం మొదలకు సమస్యలపై ఉప్పరపల్లి గ్రామ ప్రజలు అర్జీ ఇవ్వడం జరిగినది.



## టెర్రకోట బొమ్మలకు ప్రసిద్ధి అంగళ్లు



(మొదటి పేజీ తరువాయి)వీరి బొమ్మల అంగళ్లు ఏర్పాటు చేసుకున్నారు.ఆ జాతీయ రహదారి గుండా రాకపోకలు సాగించే చాలామంది ఇక్కడ కాసేపు ఆగి,వీరు తయారు చేసి అమ్ముతున్న బొమ్మలను కొనుగోలు చేస్తుంటారు.ఆ బొమ్మలు చూపరులను అంతగా ఆకట్టుకుంటాయి.టెర్రకోట అనేది కాల్చిన మట్టితో తయారు చేసే కళారూపం.ఇక్కడి కళాకారులు సొంతంగా మట్టిని శుద్ధి చేసి,అందమైన బొమ్మలకు రూపం అందిస్తూ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు.స్థానికంగానే ఈ బొమ్మలన్నీ తయారవుతు న్నాయి. ఈ వృత్తికి మరింత తోడ్పాటు అందించేందుకు బ్యాంకుల నుంచి కూడా ఆర్థిక సహాయం లభిస్తోంది.వీరు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో కుటుంబ వాతావరణంలో కలిసిమెలిసి పనిచేస్తూ సంప్రదాయ కళను కొనసాగిస్తున్నారు. దారిలో వెళ్తూ మధ్యలో ఆగి తమ వద్ద బొమ్మలు కొనుగోలు చేసే వారికి వీరు ఆత్మీయంగా ఆ బొమ్మల గురించి చెప్పి తగ్గింపు ధరలకు అందజేస్తున్నారు.ఏనుగులు,గుర్రాలు,నెమళ్లు,పక్షులు, కుందేళ్లు,దీప స్తంభాలు,ఊరగాయ జాడీలు,పూల కుండీలు, అలంకరణ సామగ్రి,శివుడు,వినాయకుడు,గౌతమ బుద్ధుడు, శ్రీకృష్ణుడు షిరిడి సాయి వంటి దేవత మూర్తుల ప్రతిమలు అనేక రకాల టెర్రకోట మట్టిబొమ్మలు చూడముచ్చటగా ఆకట్టుకుంటు న్నాయి. ఆ దారిన వెళ్లేటప్పుడు అంగళ్ల వద్ద కాసేపు ఆగి ఆ కళాకారులను ప్రోత్సహించండం భారతీయ సంస్కృతికి నిదర్శనం. మట్టితో బొమ్మలను తయారు చేస్తూ జీవం నింపుతున్న పురాతన కళలకు చేయూతనివ్వండి.ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం పెరిగిపోయి,చేతివృత్తిదారుల ప్రావీణ్యం మరుగున పడిపోయే ప్రమాదం ఏర్పడింది.అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇంత అద్భుత నైపుణ్యం కలిగిన చేతి వృత్తిదారులను ప్రోత్సహిస్తే భారతీయుల కలల ప్రాచుర్యం మరింత పెరిగే అవకాశం ఉంది.ఇటువంటి కళా నైపుణ్యాలు మనకు తెలియనివి ఎన్నో ఉన్నాయి.వాటిని వెలుగులోకి తీసుకొస్తే భారతీయుల గొప్పతనం ఏమిటో ప్రతి ఒక్కరికి తెలుస్తుంది.

## ఉప్పరపల్లిలో 150 కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలో చేరిక



రైల్వేకోడూరు మేజర్ న్యూస్: రైల్వేకోడూరు మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో టీడీపీకి విశేష బలం చేకూరింది. పార్టీ ఆవిర్భావ లక్ష్యాలైన ప్రజల అభివృద్ధి, నైతిక రాజకీయాలను నమ్మిన 150 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి నేతృత్వంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి వారికి పసుపు కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికి, హార్దికంగా అభినందించారు. అనంతరం ఉప్పరపల్లి గ్రామంలో ముక్కా రూపానంద రెడ్డి గారి జన్మదినం మరియు వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ప్రజలు, నాయకులు కలిసి ఈ వేడుకను అట్టహాసంగా నిర్వహించారు, ముక్కా రూపానంద రెడ్డి గారు తన సతీమణి ముక్కా వరలక్ష్మి గారితో కలిసి కేక్ కట్ చేసి ఉత్సాహంగా పాల్గొన్నారు

పార్టీ లో చేరిన వారి వివరాలు:- బొంట్ల వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, శివ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నాగభూషన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, తులసిరామ్ రెడ్డి, చంద్ర రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, హరి కృష్ణ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, చంగల్ రెడ్డి, రామిరెడ్డి, రామిరెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుబ్బారాయుడు, తేజు, సుధీర్ తదితరులు పార్టీ లో చేరడం జరిగింది. అనంతరం ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం పని చేయడమే తెలుగుదేశం పార్టీ ముఖ్య సంకల్పం. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి మార్గం సుగమమవుతుంది. గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధి నిలిచిపోయింది, సంక్షేమం ఆగిపోయింది. నేడు ప్రజలు తమ భవిష్యత్ కోసం స్పష్టమైన నిర్ణయం తీసుకుంటున్నారు. ఉప్పరపల్లి గ్రామాన్ని సమగ్ర అభివృద్ధికి నాంది పలికే విధంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాము," అని తెలిపారు.ఈ కార్యక్రమంలోలి పలువురు గ్రామ పెద్దలు, మహిళా నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీలో చేరిన కొత్త కుటుంబాలకు పూర్తి స్థాయి సహకారం అందించబడుతుందని పార్టీ నాయకత్వం హామీ ఇచ్చింది.



సూర్య
www.suryaa.com
మంగళవారం
6 మే 2025

## జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వాముల వారిని ఆహ్వానించిన పునర్నిర్మాణ కమిటీ



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** శ్రీశ్రీశ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామి వారి ఆశీస్సులతో, శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవాలయ పునఃనిర్మాణ శంకుస్థాపన మహోత్సవ ఆహ్వానము స్వస్తిశ్రీ చాంద్రమానేన విశ్వావసునామ సంవత్సరము వైశాఖ శుద్ధ ఏకాదశి రోజున శ్రీశ్రీశ్రీ కన్యకాపరమేశ్వరీ దేవ్యాలయ పునఃనిర్మాణ శంకుస్థాపన మహోత్సవము. తిరుపతి కంచి కామకోటి శంకరమఠం నందు స్వాములవారికి మన రైల్వే కోడూర్ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన పునర్నిర్మాణంలో భాగంగా గురువారం రోజు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా స్వామివారికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగినది. శుభఆశీస్సులు తెలియజేశారు.

## వేరుశనగలో విత్తన శుద్ధి ప్రాముఖ్యత



**సిద్ధవటం మేజర్ న్యూస్:** సిద్ధవటం మండలం,వంటి తాటిపల్లి గ్రామంలో గ్రామీణ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు రైతులకు వేరుశనగ పంటలో విత్తన శుద్ధి గురించి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ విశ్వవిద్యాలయం, తిరుపతి విద్యార్థులు రైతులకు వివరించడం జరిగినది. కిలో విత్తనానికి ఒక గ్రాము టేబుకొనజోల్ 2 డిఎస్ లేదా 3 గ్రాముల మ్యాంగోజెబ్ మరియు 8 గ్రాములు ట్రైకోడెర్మా విరిడి పొడి మందును పట్టించాలి. కాండం కళ్ళు వైరస్ తెగులు మరియు వేరు పురుగు ఆశించే ప్రాంతాలలో విత్తనానికి 2 మి.లి ఇమిడాక్రోపిడ్ 600 ఎఫ్ఎస్ 4 మి.లి నీళ్ల మిశ్రమం మందుతో విత్తన శుద్ధి చేయాలి. లేదా కిలో విత్తనానికి ఇమిడియాక్లోరోపిడ్ 17.8 ఎస్.ఎల్ 2 మి.లి చొప్పున కలిపి విత్తన శుద్ధి చేసుకోవచ్చు. వరి మాగనుల్లో లేక కొత్తగా వేరుశనగ సాగు చేసేటప్పుడు విత్తనానికి రైజోబియం కల్చర్ని పట్టించాలి. విత్తనాన్ని మొదటిగా క్రిమిసంహారక మందుతో శుద్ధిచేసి నీడలో ఆరబెట్టిన తర్వాత శిలింద్రనాశనితో శుద్ధిచేయాలి అవసరమైతే రైజోబియం కల్చర్ను కూడా విత్తనాలు కు పట్టించవచ్చు. ఇలా చేయడం ద్వారా మొదలు కుళ్ళు,వేరుకుళ్ళు మరియు కాండంకుళ్ళు తెగులు తగ్గించవచ్చు అని గ్రామీణ అవగాహన పని అనుభవ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు అయిన ప్రవీణ్,పౌలు, అశోక్,అరుణ్, వివేక్ మరియు వివిఏ ప్రేమ్, రైతులకు తెలియజేయడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషిచేద్దాం

**- ఆ పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్.కే బాషా**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పీలేరు నియోజకవర్గం,గుర్రంకొండలో సోమవారం జరిగిన నాజిమ్ అలీ ఖాన్ వివాహానికి హాజరై వధూవరులను కాంగ్రెస్పార్టీ మైనార్టీ రాష్ట్రఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కె బాషా మాట్లాడుతూ నాజిమ్ అలీ ఖాన్ వైవాహిక జీవితం నిండునూరేళ్లు సంతోషంగా సామరస్యంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గుర్రంకొండలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ మీ ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడంతో పాటు ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం ప్రజలతో కలసి ఒత్తిడి తీసుకురావాలని కోరారు. సమిష్టిగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## విశ్వహిందూ పరిషత్తును మరింత బలోపేతం చేయడమే లక్ష్యం

**- మదనపల్లి జిల్లా అధ్యక్షులు గట్టి రామ్మోహన్ స్పష్టం**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** విశ్వహిందూ పరిషత్ మదనపల్లి సమితి జిల్లా సమావేశం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నందు సోమవారం జరిగింది. ఈ సమావేశంలో కొందరు విశ్వహిందూ పరిషత్ నందు చేస్తున్న కార్యక్రమాలను పరిశీలించి మేము సైతం విశ్వహిందూ పరిషత్తులో బాధ్యతగా కొనసాగుతామని జిల్లా సమావేశానికి హాజరై ధర్మరక్షణ కోసం నిత్య జీవన విధానంలో కొంత సమయాన్ని ధర్మరక్షణ కోసం ఉపయోగ పడతామని నూతన బాధ్యతలు తీసుకున్నారు. వారిలో కురబలకోట ప్రఖండ కార్యదర్శిగా బోడివారిపల్లికి చెందిన అనిగాని మోహన్ రెడ్డి,కురబలకోట ప్రఖండ అధ్యక్షులుగా రామిగానిపల్లికి చెందిన ముత్తికుంట నాగమణి రెడ్డి,కురబలకోట ప్రఖండ సత్సంగ ప్రముఖగా రామిగాని వెంకట రమణారెడ్డిలకు బాధ్యతలు అప్పగించడం జరిగిందని విశ్వహిందూ పరిషత్ మదనపల్లి జిల్లా అధ్యక్షులు గట్టి రామ్మోహన్ ప్రకటించారు. నూతన బాధ్యతలు చేపట్టిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం నుండి విశ్వహిందూ పరిషత్ మదనపల్లి సమితి సభ్యులుగా వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గట్టి రామ్మోహన్ మాట్లాడుతూ హైందవ,సనాతన ధర్మపరిరక్షణే లక్ష్యంగా విశ్వహిందూ పరిషత్ పనిచేస్తుందన్నారు. దీనిని మరింత బలోపేతం చేయడమే తమ సంకల్పమన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారికి తన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వేసవి కాలంలో వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నందలూరు మేజర్ న్యూస్:** వేసవి కాలంలో వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా ఇంచార్జి డి. ఎమ్. హెచ్. ఓ డాక్టర్ ఉషశ్రీ అన్నారు. సోమవారం నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కుందా నెల్లూరు గ్రామంలో స్పెషలిస్ట్ డాక్టర్లు మెడికల్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమమును డిఎమ్హెచ్ఓ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి రామచంద్రా రెడ్డి ఆధ్వర్యం లో, మలేరియా,డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులు ప్రబలకుండా, ఏ. ఎన్. ఎమ్ లు మరియు ఆశల ద్వారా, ఇంటి ఇంటికి తిరిగి లార్వా సర్వే చేసి, ఆశ చే అబేట్ ద్రావణం పిచికారి చేపించడము మరియు సైఫోనేత్రియం ఇన్ డోర్ స్ప్రే చేపించడం జరిగినది, మరియు ఎపిడిమలజిస్ట్ వెంకటేశ్వర్లు గారు పైపు లైన్లో లీకేజీలు గమనించి వారికి చెప్పడం జరిగింది అందుకుగాను వారు మరమత్తులు త్వరితగతిన చేస్తాము అన్నారు. త్రాగు నీరు నమూనాను పరిశీలనకు పంపడం జరిగినది, అదే విధంగా జిల్లా ప్రజా ఆరోగ్య ప్రయోగశాల నుండి మైక్రోబయాలజిస్ట్ ఉమాపతి ద్వారా, రక్త నమూనాలు సేకరించి మలేరియా, టైఫాయిడ్, సీ.ఆర్. పి, సి. బి. పి, డెంగీ, ఆర్. ఏ. ఫ్యాక్టర్,చికెన్ గున్యా మొదలగు పరీక్షలకి నమూనాలు మదనపల్లెకు పంపడం జరిగినది,అనంతరం ప్రజలకు చేతుల శుభ్రత, ఎండ దెబ్బ, డెంగీ, ఫ్రైడే డ్రై డే పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరిధర్ (జనరల్ ఫిజీషియన్, ప్రభుత్వ ఆసుపత్రి రాజంపేట), డాక్టర్. శరత్ కమల్, డాక్టర్ . కార్తీక్ విశ్వనాథ్ సి. హెచ్. ఓ. నారాయణ, సబ్ యూనిట్ అధికారి.ఎస్. ఎస్. దాస్, జిల్లా మలేరియా ల్యాబ్ టెక్నీషియన్ శివ, మరియు హెల్త్ అసిస్టెంట్స్ మేల్, ఏ. ఎన్. ఎమ్ లు,ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం చేయకండి

### -పోలీసు అధికారులను ఆదేశించిన, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు. సోమవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్టపరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపించాలని, ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. నడవలేని స్థితిలో పీలేరు నుండి. వికలాంగుడు అయిన మోపిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి తన సమస్య చెప్పుకునేందుకు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు, విషయం తెలుసుకున్న ఎస్పీ అతని వద్దకే వెళ్లి సమస్య విన్నారు. అతను ఇచ్చిన పిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పి చట్ట పరిధిలో సమస్యను పరిష్క రించాలని పీలేరు సీఐని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చుని సూచించారు. సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగు తుందని, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. ఎండ వేడిమికి ఉపశమనం కలిగేలా ఫిర్యాదుదారులకు ఎస్పీ ఆదేశాల మేరకు, మజ్జిగ చల్లని నీరు పోలీసులు పంపిణీ చేశారు.





# వేసవి శిక్షణ శిబిరానికి విద్యార్థుల నుండి విశేష స్పందన

– కురబలకోట గ్రంథాలయ అధికారి బి.చంద్రశేఖర్ నాయక్ వెల్లడి



**కురబలకోట,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరానికి విశేష స్పందన లభిస్తోందని కురబలకోట గ్రంథాలయ అధికారి బి.చంద్రశేఖర్ నాయక్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరం ద్వారా విద్యార్థులకు అనేక అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు.ఇందులో భాగంగా సోమవారం విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్,పేపర్ క్రాఫ్ట్,ఇంగ్లీష్ గ్రామర్ మ్యాథ్స్ డ్రాయింగ్ నేర్పించడం జరిగిందన్నారు.ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నా మన్నారు. విద్యార్థులు వేసవి సెలవులను వృధా చేసుకోకుండా ఈ శిక్షణ శిబిరానికి హాజరు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,వాలంటీర్లు శ్రీవల్లి,పద్మావతమ్మ పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ యరగుండ్ల జయప్రకాశ్‌ని సన్మానించిన ముక్కా వరలక్ష్మి సాయి వికాస్ రెడ్డి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం శెట్టిగుంట గ్రామానికి చెందిన యరగుండ్ల జయప్రకాశ్ ని ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్‌గా నియమించినందుకు ప్రభుత్వం పెద్ద మనసుతో నిర్ణయం తీసు కుంది. ఆయన నియామకం ముక్కారూపానందరెడ్డిరాజకీయ మార్గదర్శకత్వంతో టీడీపీ పార్టీలో కార్యకర్తలకు గుర్తింపు ఉంటుంది అనడానికి ఇది ఒక నిదర్శనం.ఈ సందర్భంగా టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా ఛైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి తనయుడు యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి జయప్రకాశ్‌కి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలోలి పలువురు ఎన్డీఏ కుటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొని జయ ప్రకాశ్‌కి అభినందనలు తెలిపారు.

# సమస్యల పరిష్కారం కోసం కృషి చెయ్యండి



**రాజంపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్టీసీలో ఉన్నటువంటి అపరిస్కృత సమస్యల పరిష్కారం పై నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 33 డిమాండ్ల పైన యాజమాన్యానికి లెటర్ ఇచ్చి ఉన్నామనీ, అయినను ఒక్క సమస్యపరిష్కారంకాకపోగా అంచెలంచెలుగా యాజమాన్యానికి నిరసన తెలియజేస్తున్నప్పటికీ యాజమాన్యంలో ఎటువంటి స్పందన రానందున సోమవారం మండల రెవెన్యూ ఆఫీసర్‌కివినతిపత్రాలు సమర్పించమని రాష్ట్ర కమిటీ తెలియజేసినది .కావున రాజంపేట డిపో కమిటీ గ్యారేజ్ కమిటీ ఆధ్వర్యంలో రాజంపేటఎమ్మార్వోకివినతిపత్రం సమర్పించడం జరిగిందనీ యూనియన్ నాయకులు తెలియజేశారు. ఇందులో ప్రధాన డిమాండ్లో 1/ 2019 సర్క్యులర్ అమలు చేయాలని, మహిళలకుచైల్డ్‌కేర్‌లీవులుమంజూరు చేయాలని, వెంటనే ప్రమోషన్లు కల్పించాలని , గ్యారేజ్ నందు సరైన పనిముట్లు కనిపించాలని, అనారోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించాలని,పారదర్శకమైనట్రాన్స్ఫర్ పాలసీని అమలు చేయాలని, రిటైర్డ్ ఉద్యోగులకు సూపర్ లగ్జరీ బస్సులు అనుమతించాలని ఏపీఎస్ ఆర్టీసీలో ఉన్న కేడర్స్ టెన్ను అమలు చేయాలని, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశామన్నారు. ఇందులో రాజంపేట తాలూకా ఏపీ జే ఏసీ చైర్మన్ ఎస్ వి రమణ , రాజంపేట డిపో కార్యదర్శి రమణ డిపో అధ్యక్షులు శివయ్య, డిపో కన్వీనర్ కేహెచ్ ప్రసాద్, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ జిబి రమణ, డిపో చైర్మన్ కేజీ ప్రసాద్ ,డిపో ఉపాధ్యక్షులు జయశంకర్, ఎమ్మెస్ శంకర్, డిపో ట్రెజరర్ బీజే ప్రకాష్, గ్యారేజ్ ట్రెజరర్ బిఎన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ లు పంపిణీ



**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాయచోటి ఎన్జీవో కాలనీ వాస్తవ్యులు షేక్.బాబాజీ (సాఫ్ట్వేర్ ఇంజనీర్ హైదరాబాద్) గారి కుమారుడు మహమ్మద్ రయ్యాన్ పుట్టిన రోజు సందర్భముగా బాబాజీ ఆర్థిక సహాయముతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు రోగులకు పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ పీ.శివారెడ్డి తెలిపారు. అనంతరం దాత షేక్.బాబాజీ మాట్లాడుతూ నా కుమారుడు మహమ్మద్ రయ్యాన్ పుట్టిన రోజు సందర్భముగా నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేయడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవ కార్యక్రమాలుచేయడానికినావంతుసహాయ సహకారాలుఅందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలోజిఎంటి కోఆర్డినేటర్ లయన్ పి.ఎస్.హరినాథ్ రెడ్డి,జోన్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్,డిస్ట్రిక్ట్‌చైర్మన్ లయన్ వి.హరీష్ చంద్ర, షేక్. ఫారూక్,నర్సింగ్ సూపర్డెంట్ డాక్టర్. పద్మావతి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# 170 మంది మిట్స్ విద్యార్థినిలకు ఏఐసీటీఈ స్కాలర్షిప్స్

– కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి హర్షం

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు బి.టెక్ చదువుతున్న 170 మంది విద్యార్థినిలకు ఏఐసీటీఈ (అఖిలభారత సాంకేతిక విద్యా మండలి), న్యూఢిల్లీ మెరిట్ స్కాలర్‌షిప్స్ పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ చదువుకోవాలనే ఆలోచన,తెలివితేటలు ఉండి ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు దూరమవు తున్న అమ్మాయిలకు ఏఐసీటీఈ స్కాలర్‌షిప్ పేరిట భరోసా కల్పిస్తోందని,ఆర్థికంగా అండగా నిలవడానికిఅఖిలభారతసాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) న్యూ ఢిల్లీ వారు ఇంజినీరింగ్ చదువు తున్న అమ్మా యిల కోసం ప్రగతి స్కాలర్షిప్ పేరుతో స్కాలర్ షిప్‌లు ఏర్పాటు చేసిందన్నారు. ఎంపికయిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున మొత్తం రూ.85 లక్షలు అందించి నట్లుఆయన అన్నారు.స్కాలర్‌షిప్‌లు అందు కున్న విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ఎన్.విజయభాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్‌డాక్టర్‌సి.యువ రాజ్, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ సమీనా మౌలాలి అభినందనలు తెలియజేశారు.



# పీలేరు మండలానికి 90 యూనిట్లు సబ్సిడీ రుణాలు మంజూరు

ఎంపీడీవో శివశంకర్

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలానికి 2024 25 సంవత్సరానికి మైనారిటీ మరియు క్రిస్టియన్లకు స్వయం ఉపాధి పథకం కింద నిరు ద్యోగులకు 86 యూనిట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని ఎంపీడీవో శివశంకర్ సోమవారం తెలిపారు. ఇందులో యూని యన్ బ్యాంక్ 14 యూనిట్లు, ఇండియన్ బ్యాంకు 8, బ్యాంక్‌ఆఫ్ బరోడా కు 13, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ పీలేరుకు 13, దొడ్డిపల్లి గ్రామీణ బ్యాంకు 12, తలపల సప్తగిరి గ్రామీణ బ్యాంకుకు 13, ఎస్ బి ఐ కు 13 యూనిట్లు మంజూరు అయ్యాయని ఈనెల 25వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని చివరి తేదీ ఈనెల 25 తేదీనని అలాగే ఎస్సీ ఎస్టీ నిరుద్యోగులకు 17 యూనిట్లు మం జూరు అయ్యాయనిఇందులో ఇండియన్ బ్యాంకుకు 4,ఎస్బిఐకుమూడు,సప్తగిరి గ్రామీణ బ్యాంకు 4, తలపల సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఒకటి యూనియన్‌బ్యాంక్‌కుఐదుయూనిట్లు మంజూరయయనిఈనెల10వతేదీ చివరి తేదీఅని ఈలోగా దరఖాస్తులు చేసు కోవాలని ,దరఖాస్తుఫారాన్నిఎంపీడీవో కార్యాలయానికి సమర్పించాలనిఎంపీడీవోశివశంకర్ తెలిపారు.



# సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు రైతులకు ఎంతో ప్రయోజనకరం

మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాలరాజు



**వీరబల్లి,మేజర్ న్యూస్** : మన ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాలు రైతులకు ఎంతో ప్రయోజనకరమని మండల టిడిపి అధ్యక్షులు ఎం .భాను గోపాల్ రాజు పేర్కొన్నారు. స్థానిక మండల వ్యవసాయ కార్యాలయం వద్ద సోమవారం సబ్సిడీపై వచ్చిన రోటోవేటర్లను కూటమి నేతలు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సులభతరంగా ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో అధిక దిగుబడిని సాధించేందుకు ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలను అందిస్తుందన్నారు. సబ్సిడీపై పరికరాల తో పాటు విత్తనాలు, ఎరువులను అందించి తోడ్పాటు అందించడం జరుగుతుం దని చెప్పారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి ,బిజెపి నాయకులు నరేంద్ర గౌడ్, జనసేన కన్వీనర్ వెంకటేష్, సర్పంచ్ నాగార్జున చారి ,టిడిపి నాయకులు నేతి రమేష్ బాబు,చెన్న కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మల్లికార్జున, రామ్మోహన్ ,రాయ రమణ నాయుడు, లక్ష్మిరెడ్డి, భాస్కర్, జేయుడు ,సి రామ్మోహన ,నాగప్ప నాయుడు,వెంకటరమణ,తిమ్మయ్య,అలీబాబుతదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం-2005ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి






**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : ఆంధ్రప్రదేశ్ సమాచార హక్కు కమిషనర్ సూచనలు,మదనపల్లె మునిసిపల్ కమిషనర్ కే.ప్రమీల ఆదేశాల మేరకు మదనపల్లె పురపాలక సంఘం పరిధిలోని 43 సచివాల యాల నందు మే 5వ తేదీ నుండి మే 9వ తేదీ వరకు సమాచార హక్కు చట్టము-2005 గురించి సచివాలయ సెక్రటరీలతో పట్టణ ప్రజలకు అవగాహన కల్పించుట కార్యక్రమానికి మున్సిపల్ అధికారులు శ్రీకారం చుట్టారు.అందులో భాగంగా సోమవారం 8 సచివాలయముల నందు సదరు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మచెరువు మిట్ట, వై.యస్.ఆర్.నగర్, ముజీబ్ నగర్,శివాజి నగర్,రామారావు కాలనీ-1,2,ఎస్.బి.ఐ కాలనీ,గొల్లపల్లి, నిమ్మనపల్లి రోడ్డు సచివాలయాలలో సుమారు 200 మంది ప్రజలు ప్రతి సచివాయల యము నందు హాజరయ్యారు.హాజరైన ప్రజలకు సచివాలయమ సిబ్బంది ద్వారా సమాచార హక్కు చట్టము -2005 అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంతో ప్రజలు తమకు అవసరమైన సమాచారాన్ని ప్రభుత్వ కార్యాలయాల నుండి పొందవచ్చునన్నారు.ఈ చట్టాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఈ సదస్సులకు ప్రజలతోపాటు సచివాలయ సిబ్బంది మరియు సచివాలయ నోడల్ ఆఫీసర్లు పాల్గొనడం జరిగింది.

# రక్త దానము చెయ్యండి ప్రాణాలు కాపాడండి



బ్లడ్ ప్రమోటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్** : ప్రాణాపాయ స్థితిలో వున్న వారికి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం లోని దీపా బ్లడ్ బ్యాంక్ నందు రాయచోటికి చెందిన యువత ఆధ్వర్యంలో రక్తదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.వారికి నిర్వహకులు ఘనస్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.అనంతరం రక్తం నిల్వలు తదితర అంశాలపై దీప బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులను అడిగి తేలుసుకొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మందికి సరైన సమయాలలో రక్తం దొరకక అవస్థలుపడుతూప్రాణాలుకోల్పోవాల్సినదుస్థితి ఉందన్నారు. ఇటువంటి సందర్భంలో ఎంతో మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం చాలా హర్షణీయమన్నారు .అదే విధంగా బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి రక్తాన్ని నిల్వ ఉంచి అవసరం అయ్యే వారికి రక్తం అందజేస్తున్న బ్లడ్ బ్యాంక్ వారిని కూడా ప్రసాద్ బాబు అభినందించారు.18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చ న్నారు.రక్తం దానం చేయడం వల్ల ఇంకా ఆరోగ్య వంతులుగా ఉంటా రన్నారుఇటువంటిసేవాకార్యక్రమాలుచేసిప్రజలమన్ననలను పొందాలని వారు ఆకాక్షించారు.ఈకార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్, షాబుద్దీన్, మహమ్మద్, షైక్ అజ్జాస్,సమీర్, సనాన్, షాహింషా తదితరులు రక్త నిధి సిబ్బంది పాల్గొన్నారు.

# గుట్టుచప్పుడు కాకుండా టైలరింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు

– కూటమి నాయకుల ఇష్టారాజ్యం



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్** : అధికారులకు ఎటువంటిసమాచారం లేకుండా బి.కొత్తకోట టైలరింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు.గత 15 రోజులుగా గుట్టుచప్పుడు టైలరింగ్ శిక్షణ కేంద్రం నిర్వహిస్తున్నారు. బి.కొత్తకోట నగర పంచాయతీకి కూతవేటు దూరంలోని పాత ఎంపీడీవో కార్యాలయంలో ఓ నాయకుడి సిపారసుతో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. లబ్ధిదారులకు సమాచారం ఇవ్వకుండా కేవలం కొంతమంది మహిళలతో శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో ఆంతర్యం ఏమిటి తెలియాల్సి ఉందన్నారు. శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్టు నగర పంచాయతీ కమిషనర్,ఎంపీడీవోలకు ఎటువంటి సమాచారం లేదని కొందరు సోమవారం వారి దృష్టికి తీసుకెళ్లడంతో వారు అవాక్కయ్యారు.బి.కొత్తకోట పట్టణం లో ఆ నాయకుడు చెబితేనే అన్ని పనులు జరుగుతాయి అంటే అతిశయోక్తి లేదు. కూటమి నేతలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడంతో అధికారులు సైతం దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు.ప్రభుత్వ పథకాలు నాయకులు చెప్పిన వారికి తప్ప,నిజమైన లబ్ధిదారులకు వర్తించడం లేదు.దీనిపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ పథకాలపై కూటమి నాయకుల పెత్తనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

# కానసానివారిపల్లి సంఘమిత్రగా అరుణ ఎన్నిక



**కురబలకోట, మేజర్న్యూస్** : మండలంలోని కానసానివారిపల్లి వి వో సంఘమిత్రగా అరుణను వి వో సభ్యులు ఎన్నుకున్నారు.సోమవారం సీసీ తులసమ్మ, శ్రీదేవి ల ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది.మొదటగా సభ్యులనుండి అభిప్రాయ సేకరణలో భాగంగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతు దారులు ప్రత్యక్ష విధానంలో చేతులెత్తి మద్దతు తెలిపే విధానాన్ని సూచిచగాసభ్యులు దాన్ని తిరస్కరించి పరోక్ష విధానాన్ని కోరారు. దింతో పరోక్ష విధానంలో ఓయింగ్ ప్రక్రియ నునిర్వహించాల్సివచ్చింది.ఈ విధానంలో పోటీ చేసిన అభ్యర్థులుఅరుణకు12ఓట్లు,నయని వారిపల్లికు చెందిన లక్ష్మికి 11 ఓట్లు, లక్ష్మి ప్రసన్నకు 2 ఓట్లు రాగా సీసీలు అరుణనుసంఘమిత్రగానియమిస్తున్నట్లు తెలిపారు.

# దరఖాస్తులను త్వరతగతిన పరిష్కరించాలి

– ఎమ్మార్వో భీమేశ్వరరావు

**పీలేరు మేజర్న్యూస్ :**
పీలేరు మండలం లోని విఆర్వోలు సెలవు దినాలలో తప్ప మిగిలిన పని దినాలలో వారి వారి సచివాల యం ఉంటూ వారి దగ్గరకు వచ్చే దరఖా స్తులను కులంకషంగా పరిశీలించి విచారించి వీలైనంత త్వరగా వారి సమస్యలను సచివాలయ పరిధిలోని పరిష్కరించాలని ఎమ్మార్వో స్థాయి సమస్యలు ఉంటే తమ కార్యాలయంలో ఇవ్వాలని భీమేశ్వరరావు తెలిపారు. సోమవారం ఎమ్మార్వో కార్యాల యంలో వీఆర్వోల సమావేశం జరిగింది. గ్రామాలలో గ్రామాల అభివృద్ధి సమస్యల పరిష్కారానికి రీ సర్వేకు మీరు కేంద్ర బిందువు అని ప్రభుత్వం అందరిఅభివృద్ధికై ఎన్నో సంక్షేమ పథకాలను మంజూరు చేస్తున్నదని ఈ పథకాలను అమలు చేస్తున్నది వాటిని క్షేత్రస్థాయిలో పరిష్కారం మరియు సహాయం చేసే బాధ్యత మీపై ఉందని ఆయన తెలిపారు. రెవిన్యూ శాఖలో జీవో 30 కింద ప్రభుత్వ భూమిలో ఇండ్లు నిర్మించుకొని స్థిర కాపురాలు ఉన్న అం దరిని నిబంధనల మేరకు ఇంటి పట్టాలు మంజూరు చేయమని ఆదేశాలు ఉన్నందున గ్రామాలలో తిరిగి వీలైనంత త్వరగా పట్టాలు ఇప్పించాలని స్థిరనివాసం ఉన్నవారు, ఇంటి పన్ను రసీదు, విద్యుత్ బిల్లు , ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడి కార్డు కచ్చితంగా జత చేసి ఇవ్వాలని భీమేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో మండల సర్వేయర్ కీర్తన, డిటిఎం ప్రసాద్, సీనియర్ సహాయకులు వెంకటేశ్వరయ్యతో పాటు వీఆర్వోలు అందరూ పాల్గొన్నారు.



# తెలుగు భాషా సదస్సుకు ఆహ్వానం అందుకున్న గంగనపల్లి వెంకటరమణ






**రాజంపేట,మేజర్‌న్యూస్ :** తెలుగు భాషకు పట్టాభిషేకం అనే పేరుతో ఈనెల 8వ తేదీ గురువారం హైదరాబాదులోని త్యాగరాయ గానసభ సమావేశ మందిరంలో జరిగే భాషా సదస్సుకు రాజంపేటకు చెందిన తెలుగు అధ్యాపకులు, కవి పండితులు గంగనపల్లి వెంకటరమణ ఆహ్వానం అందుకున్నారు. హైదరాబాదుకు చెందిన తెలుగు భాషా చైతన్య సమితి 12వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహిస్తున్న ఈ భాష సదస్సులో గంగనపల్లి వెంకటరమణ పాల్గొనను న్నారు.తెలుగు భాషాభివృద్ధి - పరిరక్షణ అనే అంశంపై ఉపన్యసించనున్నారు.ఈ మేరకు తెలుగు భాషా చైతన్య సమితి వ్యవ స్థాపక అధ్యక్షులు పి. బడేసాబ్, సమన్వ యకర్త డాక్టర్ వి. జయప్రకాశ్‌ల నుండి తనకు ఆహ్వానం అందినట్లు గంగన పల్లి వెంకటరమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.గంగనపల్లి వెంకట రమణభాష సదస్సుకుఆహ్వానం అందుకోవ డం పట్ల తెలుగు భాషా సంరక్షణ సమితి రాజంపేట మండలశాఖఅధ్యక్షులుబొట్టా రామ చంద్ర య్యానాయుడు,ఉపాధ్యక్షులు బి.వి.నారాయణ రాజులు హర్షం వ్యక్తం చేశారు.

## తెలుగువారి జానపద కళారూపాలు భజనలు రామ భజనలు



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట కోదండ రామ స్వామి దేవాలయంలో సీతాదేవి అమ్మవారు జయంతి సందర్భంగా అన్నమయ్య జానపద కళాక్షేత్రం జిల్లా అధ్యక్షుడు సాంబశివ ఆధ్వ ర్యంలో రాయచోటికి చెందిన కళాబృందాలు రామ కీర్తన ఆలపిస్తూ తాళాల భజన కార్యక్రమం నిర్వహించారు తెలుగు వారి జానపద కళా రూపాలు భక్తులకుభజన రూపంలో వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాకారులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 77ను రద్దు చేయకుండా ఐసెట్ నిర్వహిస్తే అడ్డుకుంటాం

- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాయిప్రకాష్ రెడ్డి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పీజీ చదవాలనుకునే పేద విద్యార్థులకు గుదిబండలా మారిన జీవో 77ను రద్దు చేసి,ఆ తర్వాతే ఈ ఏడాది ఐసెట్ నిర్వ హించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాయి ప్రకాశ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మదనపల్లి పట్టణం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు ప్రతిపక్షంలో ఉండగా నేటి విద్యాశాఖ మంత్రినారాలోకేష్‌యువగళం పాదయాత్రలో మాట్లాడుతూ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తానే విద్యార్థులకు గుడిబండల ఉన్న జీఓ నెంబర్ 77 రద్దు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు.అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసెత్తడం లేదన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఒక విద్యా సంవత్సరం ముగిసిపోయిందని,లోకేష్ హామీ నెరవేర్చ కుండా విద్యార్థులకు కళ్ళబొల్లి మాటలు చెపు తున్నారని ఎద్దేవా చేశారు.ఈ ఏడాది నిర్వహి ంచే ఐసెట్ ప్రవేశ పరీక్షకు ముందే జీఓ నెంబర్ 77ను రద్దు చేయాలని,లేని పక్షంలో ఐసెట్ పరీక్షను అడ్డుకుంటామని హెచ్చరిం చారు.ఈ సమావేశంలో నగర కార్యదర్శి కిషోర్,నగర ఉపాధ్యక్షులు మోహన్ రాజ్, పురుషోత్తం గిరీష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో కనీస వేతన బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలి

- కనీస వేతనం నెలకు రూ.35 వేలు నిర్ణయించాలి - సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ధర్నా




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆకాశాన్నంటుతున్న ధరలు,విద్య వైద్యం,శాస్త్ర సాంకేతికాభివృద్ధితో పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా కనీస వేతనం రూ.35 వేలు అమలు చేయాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీస వేతన బోర్డును నియమించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తోపు కృష్ణప్పలు డిమాండ్ చేశారు.ఏఐటీయూసీ జాతీయ సమితి పిలుపు మేరకు సోమవారం మదనపల్లి సబ్ -కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకాశాన్ని అంటుతున్న ధరలు,విద్య,వైద్య శాస్త్ర, సాంకేతికాభివృద్ధితో పెరుగుతున్న అవసరాలు,ఇంటిఅద్దెలు,తదితర అవసరాలను పరిగణనలోకి తీసుకుని,ఒక కుటుంబం గౌరవ ప్రదంగా జీవించాలంటే నెలకు కనీసం రూ.35 వేలు అవసరమని, అందుకు అనుగుణంగా జోవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పార్లమెంటు సభ్యులు,శాసనసభ్యులకు లక్షలాది రూపాయలు వేతనాలు పెంచిన పాలక ప్రభుత్వాలు దేశంలో సంపద సృష్టిస్తున్న కార్మికవర్గానికి ఎప్పుడో ఏళ్ల క్రితం ఉన్న వేతనాలతో,వేతనాలు పెంచకుండా కార్మిక శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు. కార్మికసంఘాలతో సంప్రదింపులు జరిపి,కనీస వేతనాలను తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు.అనేక రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో 12 మాసాలకుపైగా వేతనాలు చెల్లింపులు బకాయి పెట్టారని వేతన బకాయిలన్నిటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.మదనపల్లి మున్సిపాలిటీలో డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్లో ఉన్న నాలుగు నెలలు వేతనాలు చెల్లించకపోతే గడ్డి తిని బ్రతకాలా అంటూ మున్సిపల్ అధికారులను కోరారు.నాలుగు నెలల వేతనాలు చెల్లించేవరకు పారిశుద్ధ్య కార్మికులు విధులు బహిష్కరణ చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మస్తాన్,ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు దేవా,ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,ఉపాధ్యక్షుడు వాసు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇంద్రాణి,వంశీ,తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్తును మరింత బలోపేతం చేయడమే లక్ష్యం



- మదనపల్లి జిల్లా అధ్యక్షులు గట్టి రామ్మోహన్ స్పష్టం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** విశ్వహిందూ పరిషత్ మదనపల్లి సమితి జిల్లా సమావేశం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నందు సోమవారం జరిగింది.ఈ సమావేశంలో కొందరు విశ్వహిందూ పరిషత్ నందు చేస్తున్న కార్యక్రమాలను పరిశీలించి మేము సైతం విశ్వహిందూ పరిషత్తులో బాధ్యతగా కొనసాగుతామని జిల్లా సమావేశానికి హాజరై ధర్మరక్షణ కోసం నిత్య జీవన విధానంలో కొంత సమయాన్ని ధర్మరక్షణ కోసం ఉపయోగ పడతామని నూతన బాధ్యతలు తీసుకున్నారు.వారిలో కురబలకోట ప్రఖండ కార్యదర్శిగా బోడివారిపల్లికి చెందిన అనిగాని మోహన్ రెడ్డి,కురబలకోట ప్రఖండ అధ్యక్షులుగా రామిగానిపల్లికి చెందిన ముత్తికుంట నాగమణి రెడ్డి,కురబలకోట ప్రఖండ సత్సంగ ప్రముఖగా రామిగాని వెంకట రమణారెడ్డిలకు బాధ్యతలు అప్పగించడం జరిగిందని విశ్వహిందూ పరిషత్ మదనపల్లి జిల్లా అధ్యక్షులు గట్టి రామ్మోహన్ ప్రకటిం చారు.నూతన బాధ్యతలు చేపట్టిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం నుండి విశ్వహిందూ పరిషత్ మదనపల్లి సమితి సభ్య లుగా వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా గట్టి రామ్మోహన్ మాట్లాడుతూ హైందవ,సనాతన ధర్మ పరిరక్షణే లక్ష్యంగా విశ్వహిందూ పరిషత్ పనిచేస్తుందన్నారు. దీనిని మరింత బలోపేతం చేయడమే తమ సంకల్పమన్నారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారికి తన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య ప్రవేశాలపై గర్నిమిట్టలో ఇంటింటి ప్రచారం

**కె.విపల్లి మేజర్‌న్యూస్ :** విద్యా హక్కు చట్టం 12- 1- సి ప్రకారం ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలో రాబోవు 2025-26 విద్యా సంవత్సరానికి 1 వ తరగతిలో 25 శాతం ఉచిత సీట్ల ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యా శాఖాధికారి పి. రెడ్డి భాషా గర్నిమిట్ట గ్రామంలో అర్హులైన విద్యార్థుల ఇంటింటి ప్రచారం నిర్వహించి,అవగాహన కల్పించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో 1 వ తరగతి లో 25 శాతం సీట్లకు ఉచిత ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఈ నెల 2 వ తేదీ నుండి ప్రారంభం అయ్యాయని అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. అర్హులైన వారు విద్యాశాఖ కమిషనర్ వారి వెబ్సైటు cse.ap.gov.inలో దరఖాస్తు చేసు కోవచ్చునని ఆయన అన్నారు.జూన్ 1 వ తేదీ 2019 నుండి మే 31 వ తేదీ 2020 సంవత్సరాల మధ్యలో జన్మించి, 5 సంవత్సరాలు నిండి,ప్రైవేట్ పాఠశాలకు 3 కి.మీ సమీపంలోని గ్రామాలలో తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలు,హెచ్ ఐ వి బాధితులు,దివ్యాం గులు, షెడ్యూల్ కులాలు,షెడ్యూల్ తెగలు, బి సి మైనారిటీ మరియు ఓ సి ( అల్పాదాయ వర్గాల) వారు అర్హులని,చిరునామా ధ్రువీకరణ



కోసం తల్లిదండ్రులు ఆధార్ కార్డు లేదా ఓటరు కార్డు లేదా రేషన్ కార్డు మొదలగునవి, విద్యార్థి వయసు ధ్రువీకరణ కోసం పిల్లల జనన ధృవీకరణ పత్రం,ఆధార్ కార్డు దరఖాస్తు సమర్పణ కు అవసరం అవుతాయని తెలిపారు.ఈ ప్రచారం లో మండల విద్యా శాఖాధికారి పి రెడ్డి భాషా ,గ్రామ సచివాలయ సిబ్బంది సింధూజ , సి ఆర్ పీ వి.సుమతి, అంగన్వాడీ వర్కర్ రమణమ్మ పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ తర్వాత విద్యావకాశాలు..

తెలుగు రాష్ట్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తయి ఫలితాలు వెలువడటంతో తరువాత ఏం చదవాలనే దానిపై విద్యార్థులు దృష్టి సారించారు. ఇంటర్మీడియట్ తర్వాత అనేక విద్యావకాశాలు ఉన్నప్పటికీ నీట్, ఎంసెట్‌లో రాంక్ ఆధారంగా మెడిసిన్/ ఇంజనీరింగ్‌లను ఎక్కువ మంది ఎంపిక చేసుకుంటున్నారు. మిగిలిన వారు సాధారణ డిగ్రీ కోర్సుల వైపే మొగ్గు చూపిస్తున్నారు. సమాచార సాంకేతిక రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పుల ఫలితంగా అనేక నూతన కోర్సులు ఆవిర్భవించాయి. ఈ కోర్సులు చేయడం వల్ల తక్కువ కాలంలో అధిక వేతనం అందించే ఉద్యోగంలో స్థిరపడవచ్చు. ముందుగా ఇంటర్మీడియట్ తర్వాత గల విద్యావకాశాలను తెలుసుకుందాం.

తెలుగు రాష్ట్రాలలో ఇంటర్‌లో విద్యార్థుల తొలి ఎంపిక సైన్స్ గ్రూప్. మరలా దీనిలో తొలి రెండు ప్రాధాన్యాలు, ఎంపీసీ, బైపీసీ గ్రూపులే. ఎంపీసీ గ్రూప్‌తో ఇంటర్మీడియట్ చదివే ప్రతి విద్యార్థి జీవిత ధ్యేయం ఐఐటీ/ఎంసెట్‌లో ర్యాంక్ సాధించటం. బైపీసీ గ్రూప్ తో ఇంటర్మీడియట్ చదివే ప్రతి విద్యార్థి జీవితధ్యేయం నీట్‌లో ర్యాంక్ సాధించటం.

### ఇంజనీరింగ్

ఎంపిసి గ్రూపు తీసుకున్న విద్యార్థులు ఇంజనీరింగ్ వైపు మొగ్గు చూపడం సహజం. ఇంజనీరింగ్‌కు ఎంసెట్‌తో పాటు ఐఐటీ, బిట్‌శాట్ లాంటి ఇతర జాతీయ స్థాయి ప్రవేశపరీక్షలు అనేకం ఉన్నాయి. డీమ్డ్ యూనివర్సిటీలు, ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల స్థాపనతో ఇంజనీరింగ్‌లో నాణ్యతా ప్రమాణాలతో పాటు, భారీ సంఖ్యలో సీట్లు పెరిగాయి. ఫలితంగా ఏవరేజ్, బిలో ఏవరేజ్ విద్యార్థులకు కూడా సులభంగా సీటు లభిస్తోంది. ఐనా ఎంసెట్‌లో మంచి ర్యాంక్ సాధించడం ద్వారా పేరున్న కాలేజీల్లో మంచి బ్రాంచీలలో సీటు సాధించడం కోసం విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ నుంచే ఎం సెట్ కోసం ప్రిపేర్ అవుతున్నారు. ఇంజనీరింగ్ కోర్సులలో చేరేందుకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులుగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలి. ఇంజనీరింగ్‌లో సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, కెమికల్ ఇంజనీరింగ్ వంటి 80కి పైగా బ్రాంచీలలో కోర్సులున్నాయి. ఈ కోర్సుల కాలవ్యవధి నాలుగు సంవత్సరాలు. బ్యాచ్‌లర్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌కు మాత్రం 5 సంవత్సరాలు కాలవ్యవధి ఉంటుంది.

తెలంగాణలో ఎంసెట్‌ను 2025 మే 2-4 తేదీలలో నిర్వహిస్తున్నారు. వివరాలకు https://eamcet.tsche.ac.in వెబ్‌సైట్ చూడండి. ఆంధ్రప్రదేశ్‌లో ఎంసెట్‌ను ఏపీఈఏపీ సెట్ (Engineering Agriculture and Pharacy Common Entrance Test-APEAPCET) అనే పేరుతో 2025 మే 21-27 తేదీలలో నిర్వహిస్తున్నారు. వివరాలకు https://cets.apsche.ap.gov.in వెబ్‌సైట్ చూడండి.

### జెఈఈ- మెయిన్స్

జెఈఈ పరీక్ష మెయిన్స్, అడ్వాన్స్‌డ్ అనే రెండు స్థాయిలలో నిర్వహిస్తారు. ఎన్‌ఐటీ, ట్రిపుల్ ఐటీలు, ఇతర కేంద్ర ప్రభుత్వ నిర్వహణలో ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశం పొందాలంటే జెఈఈ మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించాలి.

దీనిలో రెండు పేపర్లుంటాయి. ఇంజినీరింగ్ ప్రవేశాలు కోరుకునేవారు పేపర్-1, ఆర్కిటెక్చర్, ప్లానింగ్ కోర్సులలో ప్రవేశం పొందగోరు అభ్యర్థులు పేపర్-2/2bకు హాజరుకావాలి.

వివరాలకు https://jeemain.nta.nic.in వెబ్‌సైట్ చూడండి.



### జెఈఈ- అడ్వాన్స్‌డ్

ఐఐటీలలో బిటెక్, ఇంటిగ్రేటెడ్, బిటెక్ (బిటెక్+ ఎంటెక్) కోర్సులలో ప్రవేశానికి జెఈఈ అడ్వాన్స్‌డ్ లో రాంక్ సాధించాలి. జెఈఈ మెయిన్స్‌లో రాంకు ఆధారంగా రెండున్నర లక్షల మందిని జెఈఈ అడ్వాన్స్‌డ్ రాయటానికి ఎంపిక చేస్తారు. దీనిలో రాంక్ ఆధారంగా ఐఐటీలలో సీటు పొందవచ్చు. జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష 2025 మే 18న నిర్వహిస్తారు. వివరాలకు https://jeeadv.ac.in వెబ్‌సైట్ చూడండి.

### BIT SAT

ఐఐటీ, ఎన్‌ఐటీ, ట్రిపుల్ ఐటీలతోపాటు ఇంజినీర్ కావాలనే ఆశావాహులు బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ సంస్థలో ప్రవేశం కొరకు ప్రతి సంవత్సరం బిట్స్ అడ్మిషన్ టెస్టును నిర్వహిస్తున్నారు. మ్యాథమెటిక్స్, లాజికల్ రీజనింగ్, ఇంగ్లీష్, ఫిజిక్స్, కెమిస్ట్రీలలో ప్రశ్నాపత్రం ఉంటుంది. దీనిలో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థులు గోవా, హైదరాబాద్, పిలానీలలో బిట్స్ కళాశాలలో ప్రవేశం పొందవచ్చు. వివరాలకు www.bitsadmission.com వెబ్‌సైట్ చూడండి.

### డీమ్డ్ యూనివర్సిటీలు...

డీమ్డ్ యూనివర్శిటీలు ఇటీవల కాలంలో సొంత కరిక్యులమ్ తో నూతన కోర్సులను అందిస్తున్నాయి. ఇవి ప్రవేశాలకు సొంత ఎంట్రన్స్ టెస్టులను నిర్వహిస్తున్నాయి. యూనివర్సిటీలకు అనుబంధంగా గల రీజనింగ్ ఇంజనీరింగ్ కాలేజీలు, డీమ్డ్ యూనివర్శిటీలు, ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు ఇంజనీరింగ్‌లో వివిధ రకాల కోర్సులను అందిస్తున్నాయి.(గ్రూపుల వివరాలకు కింది పట్టికను చూడండి)

### మెడికల్

వైద్యో నారాయణో హరిః అంటే వైద్యుడు దేవునితో సమానం. సమాజం వైద్యునికంతటి గొప్ప స్థానం కల్పించింది. అంతేగాక మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఆహార పద్ధతుల కారణంగా రోజురోజుకి రోగుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ పరిమిత స్థాయిలోనే వైద్యులు అందుబాటులో ఉన్నారు. పరిమిత సీట్ల వల్ల ఈ కోర్సులో ప్రవేశానికి కాంపిటీషన్ ఎక్కువ. విద్యార్థులు, తల్లిదండ్రులుకూడా మెడిసిన్‌వైపు మక్కువ చూపిస్తున్నారు.

ఈ కోర్సులో ప్రవేశించాలంటే ఇంటర్మీడియట్‌లో బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ (బైపిసి) గ్రూపుతో ఉత్తీర్ణులై జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్-యూజీ పరీక్షలో రాంకు తెచ్చు కోవాలి. నిజానికి వైద్య విద్య అంటే కేవలం ఎం.బి.బి.ఎస్. మాత్రమే కాదు డెంటల్, హోమియోపతి, అయుర్వేదం, యునాని, న్యాచురోపతి, వెటర్నరీ సైన్స్, ఫిజికల్ మెడిసన్‌అండ్ రీహాబిలిటేషన్ మొదలైన కోర్సులు ఉన్నాయి.

వైద్యవిద్యను అభ్యసించుటకు నీట్-యూజీలో ర్యాంక్ ఆధారంగా వివిధ కళాశాలలో సీట్లు కేటాయిస్తారు. దేశం మొత్తం మీద అందుబాటులో నున్న సుమారు లక్షా ఇరవై వేల (వీటిలో 56వేలు ప్రభుత్వ రంగంలోనివి) సీట్ల కోసం దాదాపు 25 లక్షల మంది పోటీ పడతారు. తెలంగాణ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలలో ప్రభుత్వ రంగంలో 3902 సీట్లు, ప్రైవేటు రంగంలో 4550 సీట్లు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీలలో ప్రభుత్వ రంగంలో 3385 సీట్లు, ప్రైవేటు రంగంలో 3400 మెడికల్ సీట్లు ఉన్నాయి. తాజాసీట్ల వివరాలకు సంబంధిత వెబ్‌సైట్ చూడండి. వీటిలో 15 శాతం సీట్లు జాతీయ కోటాలో, 85 శాతం సీట్లు జాతీయ రాష్ట్ర కోటాలోమెరిట్ ఆధారంగా భర్తీ చేస్తారు. ఎంబిబిఎస్ పూర్తి చేసిన వారు ప్రభుత్వ ప్రైవేటు హాస్పటల్స్‌లో జూనియర్ డాక్టర్ నుండి కెరీర్ ప్రారంభించి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు.

### ఆయుర్వేద, హోమియోపతి...

ఎంబిబిఎస్‌లో సీటు సాధించలేకపోయిన అభ్యర్థులు ప్రత్యామ్నాయంగా ఆయుర్వేద, హోమియోపతి వైద్యాలకు ప్రాధాన్యం గల బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేదిక్ మెడిసిన్ అండ్ సర్జరీ, బ్యాచిలర్ ఆఫ్ హోమియెపతిక్ మెడిసిన్ అండ్ సర్జరీ పూర్తి చేయవచ్చు. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి కూడా ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయి.

### బిడిఎస్ ....

మెడికల్ కోర్సులలో ఎంబిబియస్ తర్వాత ప్రాచుర్యం పొందిన కోర్సు బిడియస్. ఎంబిబియస్‌కు వర్తించే నియమ నిబంధనలే దీనికీ వర్తిస్తాయి.నీట్-యూజీ పరీక్షలో రాంకు ఆధారంగా బీడీఎస్ లో సీటు లభిస్తుంది. దంత వైద్యులకు ప్రభుత్వ వైద్యశాలలు, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వైద్యులుగా అవకాశాలున్నాయి. సొంత వైద్యశాలలను స్థాపించుకొని ప్రాక్టీస్ చేసుకోవడానికి కూడా అవకాశాలుఅపారంగా ఉన్నాయి.

### వెటర్నరీ సైన్స్ ...

మనది వ్యవసాయ ఆధార దేశం. వ్యవసాయానికి పశువులకు అవినాభావ సంబంధం ఉంది. భారతదేశంలోనే మెడిసిన్ తర్వాత ఎంతో డిమాండ్‌గల కోర్సు వెటర్నరీ సైన్స్.

తగిన సంఖ్యలో వెటర్నరీ డాక్టర్లు లభ్యంకాక పశువైద్యాధికారుల పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. తిరుపతి, హైదరాబాద్‌లలో వెటర్నరీ కళాశాలలు ఉన్నాయి.



## Engineering Branches

- Ane - Aeronautical Engineering
- Aei-Applied Electronics& Instrumentation Engineering
- Aut - Automobile Engineering
- AI- Artificial Intelligence
- AIml-Artificial intelligence and Machine learning
- ARE-Automation and Robotics Engineering
- Bme - Bio-medical Engineering
- Bio - Bio-technology
- Cbe - Chemical Bio-engineering
- Che - Chemical Engineering
- Cpe - Chemical Petrol Engineering
- Civ - Civil Engineering
- Cee - Civil Environmental Engineering
- CeR - Ceramic Technology
- Cse - Computer Science & Engineering
- Css - Computer Science & Systems Engineering
- Cs- Cyber security
- Ds- Data Science
- Eee - Electrical & Electronics Engineering
- Ece - Electronics & Communication Engineering
- Ecm - Electronics & Computer Engineering
- Eie - Electronics & Instrumentation Engineering
- Etm - Electronics & Telematics
- Ecs - Electronics Conrol Systems Engineering
- Fpt - Food Processing Technology
- GIO - Geo Informatics
- Inf - Information Technology
- Ice - Instrumentation & Control Engineering
- Ist-Instrumentation Engineering/ Technoloy
- ME - Marine Engineering
- Mec - Mechanical Engineering
- Mmc - Mechanical Marine Engineering
- Mct - Mechanical(mechatronics)
- Met - Metallurgical Engineering
- Mmt - Metallurgy And Material Technology
- Min - Mining Engineering
- Nva - Naval Architecture
- Phm - Pharmacy,
- Pe Petrolium Engineering
- Ipe - Production / Industrial Production
- Re-Robotics Engineering
- Tex - Textile Technology

## మెడికల్ , పారా మెడికల్ కోర్సులు

| | |
|---|---|
| MBBS | : Bachelor of Medicine & Bachelor of Surgery |
| BDS | :Bachelor of Dental Surgery |
| BAMS | :Bachelor of Ayurvedic Medicine and Surgery |
| BHMS | :Bachelorof Homoeopathic Medicine and Surgery |
| BNYS | :Bachelor of Naturopathy and Yogic Sciences |
| BUMS | :Bachelor of Unani Medicine and Surgery |
| BPT | :Bachelor of Physiotherapy |
| BSc(MLT): | Bachelor of Sciences(Medical Laboratory Technology) |
| BSc(N) 4Y: | Bachelor of Sciences(Nursing) 4 year course |
| BSc(N) 2Y: | Bachelor of Sciences(Nursing) 2 year course |
| BSc(O) | : Bachelor of Sciences(Optometry) |
| BSLA | :Bachelor in Speech Language Pathology and Audiology |

# బహుజన సంకల్ప సభలను జయప్రదం చేయండి

– గోడపత్రికలను ఆవిష్కరించిన బీఎస్పీ నాయకులు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ మాయావతి ఆదేశాలతో రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బహుజన సంకల్ప సభలను నిర్వహించబోతున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. సోమవారం బీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ హిందూపురంలో మొదలై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఈ సభలు జరుగుతాయన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బహుజనులు బీసీ,ఎస్సీ,ఎస్టీ, ముస్లిం అణగారిన అగ్రకుల పేదలు అందరూ విచ్చేసి ఈ సభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సభల ముఖ్య ఉద్దేశం ఏమిటంటే పూలే,అంబేడ్కర్,కాన్షిరాం మహనీయులు కోరుకొన్న బహుజనులకు రాజ్యాధికారం అందివ్వడానికి మనకు స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అయినప్పటికీ ఓటర్లుగానే మిగిలిన బీసీ,ఎస్సీ,ఎస్టీ ముస్లింలను బహుజన లీడర్లుగా తయారు చేయడానికి మొదలైన ఈ బహుజన సంకల్ప సభలకు బహుజనులు పెద్దఎత్తున విచ్చేసి జరబోవు కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం అన్నమయ్య జిల్లా బీఎస్పీ ఇంచార్జ్ మిద్దేపల్లి బాలాజీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే బహుజన సంకల్ప సభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా నాయకులు మహేష్ బాబు, గంగాధర్, శివ,మదన పల్లి ముఖ్య నాయకులు సంధ్యారాణి,చంద్రన్న ,కన్నయ్య, ఆనంద్, మహేష్, సుబ్బయ్య, రెడ్డప్ప,హమాలి రెడ్డప్ప,హరి,శశి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ మాతమ్మ విగ్రహ ప్రతిష్ట



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లె మండల పరిధిలోని పేదినేని కాలువ పంచాయతీ బట్రాజు గారిపల్లె లో నూతనంగా నిర్మించిన ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణ లు... మంగళ వాయిద్యాల నడుమ శ్రీ మాతమ్మ అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. రెండు రోజుల ప్రత్యేక పూజలు హెూమాల అనంతరం ఆదివారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలో ముందుగా యంత్ర ప్రతిష్ట చేసిన అనంతరం ఆలయ ధర్మ కర్తలు నాగ రత్నమ్మ, శ్రీనివాసులు నాయక్ ల ఆధ్వర్యంలో వేద పండితులు అమ్మవారి మూల విరాట్ ప్రతిష్ట,ప్రాణ ప్రతిష్ట పూర్తి చేశారు.అనంతరం అమ్మవారిని పట్టు వస్త్రాలు,వివిధ రకాల పూల మాలలతో,నిమ్మకాయల దండలతో అలంకరించి పూజలు చేస్తూ హారతులిచ్చి నైవేద్యం సమర్పించారు.విగ్రహ ప్రతిష్ట కు వచ్చిన భక్తులకు అర్చనలు చేసి అమ్మవారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. మూడురోజులపూజలువేదపండితులు గడియారం వెంకట సుబ్రహ్మణ్య శర్మ,, ఆలూరు అభిషేక్ శర్మ,బండాత్మకూరు నారా యణ శాస్త్రి,ముంజి శ్రీకాంత్ శర్మ, చోడవరపు సత్యంశర్మలుచేశారు.ఆ దివారం మధ్యాహ్నం భక్తులకు అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించండి

**పెనగలూరు, మేజర్న్యూస్ :** సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న సిద్ధాంతంతో తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం బడుగు బలహీన వర్గాల రాజకీయ చైతన్య కోసం అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించారు నాటి నుంచి నేటి వరకు అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 సంవత్సరాల దాటిన ఇప్పటికీ చెక్కుచెదరకుండా అధికారం ప్రతిపక్షం అనే తేడా లేకుండా అనుక్షణం తెలుగు ప్రజలకు సేవలు అందిస్తుందనీ, అలాంటి తెలుగు దేశం పార్టీ కార్యాలయానికి మరియు పార్టీ స్థాపించిన నందమూరి తారక రామా రావు విగ్రహం ప్రతిష్టించుటకు పెనగలూరు మండలంలో పెనగలూరు పంచాయతీలో వివాదాస్పదం లేని భూమిని ఐదు సెంట్లు కేటాయించవలసిందిగా ఆ స్థలానికి అయ్యే ఖర్చు మేమే ప్రభుత్వానికి చెల్లించ గలవారుమని అర్జీలో తెలియజేయడమైనది .ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు షేక్ షామీర్ భాష, కోలా మురళి, తాటిపోయిన శ్రీరాం, విజయభాస్కర్ మరియు కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.



# నష్టపోయిన మామిడి రైతులకు భీమా అందించాలి




**రాయచోటిరూరల్ మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన మామిడి రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఇన్సూరెన్స్ అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి ఆధ్వర్యంలో రైతులు కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేసి కలెక్టర్ శ్రీధర్ చామకూరికి వినతి పత్రం అందించారు.సంవత్సరానికి ఒక్కసారి మామిడి పంట వస్తుందని రైతులు ఎంతో ఆశతో ఎదురు చూశారు అయితే మామిడి రైతుకు నిరాశ చేదు అనుభవం ఎదురైంది. సుండుపల్లె వీరబల్లె రామాపురం కలకడ గుర్రంకొండ చిన్నమండెం గాలివీడు రాయచోటి మండలాల లో వేల ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి. వ్యవసాయంలో గిట్టుబాటు కాదని చాలామంది రైతులు మామిడి తోటలు సాగు చేశారు అయితే మామిడి పంట మూడు సంవత్సరాల నుంచి అరా కొర రావడం వచ్చిన పంట కూడా చేతికి అందకుండా అకాల వర్షాలతో గాలివానలతో ఉన్న పంట కూడా నేలపాలైంది. మామిడి తోటల పెంపకానికి లక్షలాది రూపాయలు వ్యయం చేసి బోర్లు వేసి పైపులు డ్రిప్పులు వేశారు. కొందరు రైతులు ట్యాంకర్ల ద్వారా మామిడి తోటలకు నీరు తోలారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశానికి రైతులే ఎన్నెముకని ప్రకటనలతో పరిమితం చేస్తున్నారు మామిడి తోటలు నష్టపోయిన రైతాంగాన్ని అధికార పార్టీ నాయకులు కానీ ఆర్టికల్చర్ అధికారులు పరిశీలించకపోవడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంవత్సరం మామిడి తోటలు డిసెంబర్ లో పూత రావాల్సి ఉండగా ఫిబ్రవరి మొదటి వారంలో మామిడి తోటలన్ని పూత ఇరగ పూసింది పూతను చూసిన రైతులు ఆనందముతో ఈసారి బలమైన కాపు కాస్తాదని అనుకున్నారు. అయితే పది రోజులకే మామిడి పూత పూర్తిగా రాలిపోయింది అరాకొర ఏర్పడిన పిందె కూడా వాతావరణం సహకరించక రాలిపోయింది.అక్కడక్కడ నిలిచిన పిందె కాయ దశలో ఉండగా ఇటీవల బలమైన గాలులు వర్షముతో ఉన్న కాయలు కాస్త నేలపాలయ్యాయి. ఆర్టికల్చర్ అధికారులు ఎకరా మామిడి తోటకు 2250 రూపాయలు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించారు ఆర్టికల్చర్ అధికారులు జిల్లావ్యాప్తంగా మామిడి తోటల రైతులను సమావేశపరిచి వారి తోటలను పరిశీలించి నష్టపరిహారం అంచనా వేసి ఉన్నతాధికారులకు పంపాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు రైతు సంఘం నాయకులు హరినాథ నాయుడుబాలకృష్ణారెడ్డికె.వి.రమణ చేబేరు తదితరులు కోరుతున్నారు.

# బీటీ కళాశాలలో తొలగించిన కోర్సులను పునఃప్రారంభించాలి

– కళాశాలకు యూనివర్సిటీ హెూదా కల్పించాలి – బివైఎస్ వ్యవస్థాపకుడు పునీత్ డిమాండ్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని చారిత్రాత్మక బీటీ కాలేజ్ నందు గతంలో తొలగించిన ఇంటర్మీడియట్ కోర్సులు,ఎయిడెడ్ పీజీ కోర్సులను 2025-26 నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవ ుతున్న నేపథ్యంలో పునఃప్రారంభించాలని, కాలేజీని యూనివర్సిటీగా ప్రకటించాలని సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ కి సోమవారం బహుజన యువసేన (బివైఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు పునీత్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద సంవత్సరాల చరిత్ర గల బెసెంట్ థియోసాపికల్ కాలేజ్ (బీటీ) ఈ జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ఇంటర్మీడియట్ కోర్సులను అలాగే ఈ రాయలసీమలోనే మొట్టమొదటి సారిగా పీజీ కోర్సులను మొదలు పెట్టడం జరిగిందని, అలాంటి చరిత్ర కలిగిన కాలేజీలో అన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ కోర్సులను గతంలో ఉన్న ప్రైవేటు యాజమాన్యం ఇంటర్మీడియట్ కోర్సులను తొలగించడం జరిగిందని,వాటితోపాటు పీజీ ఎయిడెడ్ కోర్సులను కూడా తొలగించడం జరిగిందన్నారు.దీంతో ఎంతోమంది పేద విద్యార్థులు కార్పొరేట్ మరియు గవర్నమెంట్ కాలేజీల్లో ఫీజులు చెల్లించి చదువుకోలేక, బీటీ కాలేజీ నందు చదువుకుందామంటే ఆ కాలేజీ నందు ఇంటర్మీడియట్ కోర్సులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు.అలాగే ఉన్న కోర్సులకు చేరిన విద్యార్థులకు సరైన సర్టిఫైడ్ స్టాఫ్ లేక సరైన మెయింటెనెన్స్ లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని,కనీసం బాలికలకు గర్ల్స్ కాలేజ్ మరియు ఉమెన్స్ కాలేజీలు ఉన్నాయని,బాలురులకు ఒక గవర్నమెంట్ ఇంటర్ కాలేజ్ గాని,డిగ్రీ కాలేజ్ గాని లేదని ఆయన ఆరోపించారు. కావున బీటీ కళాశాలలో వెంటనే గతంలో తొలగించిన కోర్సులను ప్రారంభించాలని,గత ప్రభుత్వం వారు 2022 లో బీటీ కాలేజీను ప్రభుత్వ పరం చేస్తున్నట్టు ఒక జీవోను విడుదల చేశారని,జీవోను విడుదల చేసినప్పటికీ ఆరోజు నుండి ఈరోజుటి వరకు గత ప్రభుత్వం వారు గాని,ప్రస్తుత ప్రభుత్వం వారు గాని కాలేజీని హాండ్ ఓవర్ చేసుకోకుండా,ఇచ్చిన జీవో కేవలం గాలిలో దీపం లాగా ఉంచి ఆ జీవోపైన స్పష్టత ఇవ్వకుండా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారే గాని కాలేజీలు మాత్రం ప్రభుత్వం వారు హ్యాండోవర్ చేసుకోవడం లేదని విమర్శించారు.అలాగే గతంలో ఇప్పటి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 6 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన బీట్ కాలేజ్ మ్యూజియం నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయి,కోట్ల రూపాయలతో నిర్మించిన భవనం నిరుపయోగంగా మారడమే కాకుండా అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిపోయిందన్నారు.కావునపై తెలిపిన సమస్యలపై అనేకసార్లు ఉన్నతాధికారులకు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని,కానీ సమస్యపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా దయవుంచి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా బీటీ కాలేజ్ నందు గతంలో తొలగించిన కోర్సులను తిరిగి ప్రారంభించి,మరీ ముఖ్యంగా ఇంటర్మీడియట్ కోర్సులను వెంటనే ప్రారంభించి అడ్మిషన్స్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పునీత్ కోరారు.అలాగే 2022న విడుదల చేసిన జీవో ప్రకారం బీటీ కాలేజీని ప్రభుత్వం వారు హ్యాండోవర్ చేసుకొని యూనివర్సిటీగా ప్రకటించాలని, వీటితోపాటు కోట్ల రూపాయలతో నిర్మించిన మ్యూజియం భవనాన్ని నిరుపయోగంగా ఆసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా చర్యలు తీసుకొని,ఆ భవనం పనులను పూర్తి చేసి ఉపయోగపడేలాగా చర్యలు తీసుకోవాలని తద్వారా ఎంతో చరిత్ర గల బీటీ కాలేజీకి పూర్వ వైభవం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన యువజన నాయకులు జిలాని బాషా, హరికృష్ణ,శశి కుమార్,వినయ్, బ్రహ్మ,గౌతమ్ ,బాలకృష్ణ, సతీష్,శశి కుమార్,దినేష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.